విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, మార్చి 2023

ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పర్యవేక్షణ

విశాలాంధ్ర - నంద్యాల : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అత్యంత చురుకుగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్‌జిలాని సామూన్ పోలింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్న పోలింగ్ సామాగ్రి, తరలి వెళ్తున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ పోలింగ్ విధుల్లో అప్ర మత్తంగా ఉండి ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరి పేందుకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్‌తో పాటు అన్ని రకాల ధృవపత్రాలను తీసుకున్నారా, లేదా తదితర వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో జంబో బ్యాలెట్ బాక్సులు అమర్చే విధానంతో పాటు పోలింగ్ సిబ్బంది తరలి వెళుతున్న దృశ్యాలను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నుంచి జిల్లా వ్యాప్తంగా మూడు డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. అలాగే నోడల్ అధికారులందరూ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకు నేందుకు సిద్ధంగా ఉన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను కంట్రోలు రూము నుంచి పర్యవేక్షించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్‌ఓ బి. పుల్లయ్య, నోడల్ అధికారులు కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తున్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో తొలగించిన శానిటేషన్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న శానిటేషన్ వర్కర్లు తొలగించడం జరిగిందని, గత కొన్ని నెలలగా ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ కార్మికులను నిర్దాక్షణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం హేమమైన చర్య అని, దీనికి బాధ్యులు ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్, అధికారులు కాంట్రాక్టర్లని ఆరోపించారు.తక్షణమే వీరిని విధులకు తీసుకొని శానిటేషన్ వర్కర్లకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్లు సుశీలమ్మ, వెంకటరమణమ్మ, నాగేంద్రమ్మ, సావిత్రి, గోవిందవల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా ?

▶ రోడ్డును త్రవ్వి వదిలేసిన కాంట్రాక్టర్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : త్రాగునీటి పైపు లైన్ ఏర్పాటు కోసం కాంట్రాక్టర్ జాతీయ రహదారిని ఇష్టానుసారంగ త్రవ్వి వదిలేయడంతో ప్రమాదాలు చోటు చేసు కుంటు న్నాయి. త్రవ్విన చోటా రోడ్డు ప్రమాదాలు చోటు చేసు కుంటున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.మండలంలోని కొలిమిగుండ్ల తహసిల్దార్ కార్యాలయం సమీపంలో, రాఘవ రాజు పల్లి, అంకిరెడ్డి పల్లిలో, రాఘవ రాజుపల్లి అంకిరెడ్డిపల్లి గ్రామాల మధ్య పలుచోట్ల జాతీయ రహదారినిఅడ్డంగా పైపులైన్ల నిర్మాణం కోసం తవ్వి వదిలేశారు. దీంతో లోతైన గుంతల ఏర్పడి వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. అవుకు తాగు నీటి పైప్లైన్ నిర్మాణం కోసం రెండు సంవత్సరాల కిందట కాంట్రాక్టర్ రహదారిని తవ్వి వదిలేసిన అధికారులు మాత్రం పట్టించుకో లేదు. తవి వదిలేసినచోట కనీసం గుంతలను కూడా పూడ్చకపోవడంతో వాహనదారులు అష్ట కష్టాలు పడుతున్నారు. హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో లోతైన గుంతలు కనపడక వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. ద్విచక్ర, త్రీ వీలర్ ఆటో వాహనదారులు పాటు నాపరాళ్ల లోడింగ్ ట్రాక్టర్ల బోల్తా పడిన సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ తవ్వి వదిలేసిన రోడ్లను బాగు చేసి వాహనదారులకు ఇక్కట్లు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా తైక్వాండో బెల్ట్ ప్రమోషన్స్

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని సుమేధా ఇంగ్లీషు మీడియం

ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా తైక్వాండో బెల్ట్ ప్రమోషన్స్ ప్రోగ్రాం అమెచర్ తైక్వాండో ప్రోగ్రాం అసోసియేషన్ మాస్టర్ బి. వెంకటేశ్వర్లు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుమేధా స్కూల్ కో ఆర్డినేటర్ మహేశ్వరి ఎల్లో,గ్రీన్,బ్లూ బెల్ట్స్ సాధించిన 150మంది విద్యార్థిని, విద్యార్థులకు వారు సాధించిన బెల్ట్స్ ప్రధానం చేసి,అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో అవశ్యకమని,తైక్వాండో లాంటి విద్యలు విద్యార్థులు నేర్చుకుంటే వారి రక్షణకు భరోసా అని కొనియాడారు. తైక్వాండో ఇన్స్ట్రక్టర్స్ నాగన్న, శివకాసి, తైక్వాండో బెల్ట్స్ సాధించిన విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణదేవరాయులకు ఘన నివాళి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో కమతం

వీధిలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ఆదివారం స్థానిక బలిజ సంఘం నాయకులు గజమాలవేసి నివాళులు అర్పించారు. దక్షిణ భారతదేశాన్ని పాలించి ఆంధ్ర భోజకుడుగా పేరుగాంచిన రాయలసీమ గొప్పతనాన్ని చాటిన గొప్ప వ్యక్తిని స్థానిక నాయకులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మండల బలిజ సంఘం గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, మండల అధ్యక్షులు ఆకుల నడిపివెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు బళ్లారి హుస్సేనయ్య, కమతం చిన్న రాముడు, కోశాధికారి అర్జీగారి నరసింహులు, కార్యదర్శి కస్తూరి రామ సుబ్బయ్య, అధిక సంఖ్యలో బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భూమా నాగిరెడ్డికి ఘనంగా నివాళి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలో స్వర్గీయ శాసనసభ్యులు భూమా

నాగిరెడ్డి ఆరవ వర్ధంతి వేడుకలు ఆదివారం శోభ ఘాట్‌లో ఘనంగా జరిగాయి. ఆయన సమాధి వద్ద భూమా దంపతుల వారసులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలుక టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, అఖిలప్రియ భర్త భార్గవరామ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్‌భాష, మాజీ జెడ్పిటిసి చాంద్‌భాష, కాంట్రాక్టర్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల పరిధిలోని నందవరం గ్రామంలో పశు గ్రాసం అగ్నికి కాలి బూడిదయింది. అవుకు మండలం గోకులదిన్నే గ్రామానికి చెందిన దూదేకుల భాష, సోదరుడు దూదేకుల మౌలాలి బనగానపల్లె మండల వ్యాప్తంగా పశుగ్రాసం 160ట్రాక్టర్లు కొని వ్యాపార రిత్యా నందవరం గ్రామ శివారులో నిలువ ఉంచారు. శనివారం రాత్రి ఆకస్మిక మంటలు చెలరేగడంతో గ్రామస్తులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చారు. బనగానపల్లి నుంచి ఒకటి, మహా సిమెంట్ ఫ్యాక్టరీ ఫైర్ ఇంజన్, నంద్యాల నుంచి ఫైర్ ఇంజన్ ఒకటి వచ్చి మంటలు ఆర్పియడం జరిగింది. అప్పటికే 130ట్రాక్టర్లు పశుగ్రాసం అగ్నికి కాళీ బూడిదయింది. దీంతో ఎనిమిది లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్టు తెలుస్తుంది. అలాగే నాలుగు రోజుల క్రితం హిట్లాపురం గ్రామం నందు 60 ట్రాక్టర్ల పశుగ్రాసం కాలి బూడిదైంది. దీంతో ఉద్దేశపూర్వకంగా కక్షపూరితంగా అంటిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అగర్‌బత్తీల వ్యాపారిపై ఇనుపరాడ్‌తో దాడి

▶ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
▶ దుకాణాన్ని ధ్వంసం చేసిన మూఠా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్‌లోని ఊదికడ్డీల వ్యాపారి శ్రీధర్‌పై ఇనుపరాడ్, రాళ్లతో దాడి చేశారు. దుకాణంలోకి చొచ్చుకొని రాడ్లు, రాళ్లతో దాడి చేసి అద్దాలు పగలగొట్టి చిందరవందర చేశారు. వ్యాపారి శ్రీధర్ పై రాడ్డుతో దాడి చేయడంతో తలకు, చేతులకు తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడు శ్రీధర్, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు స్టేట్ బ్యాంక్ కాలనీకి చెందిన తంబి చరణ్ అనే యువకుడితో పాటు మరి కొందరు వచ్చి దాడిచేసినట్లు పేర్కొన్నారు.మూడేళ్ళ క్రితం ఇంటివద్ద ప్రహరీ గోడ విషయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు ఉండేవని, మూడేళ్లు గడిచినా నాపై కోపంతో కొంత మందిని తీసుకొని రాడ్లు, రాళ్లతో దాడిచేసినట్లు తెలిపారు. బాలాజీ కాంప్లెక్స్‌లో చరణ్ గ్యాంగ్ అరాచకాలు అధికమయ్యాయని, ప్రతి నెల దారిన పోయే వారితో గొడవలు పెట్టుకుంటారని కొందరు బాధితులు పేర్కొంటున్నారు. పోలీసులు చరణ్ గ్యాంగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అసలు బాలాజీ కాంప్లెక్స్‌లో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఉంటాయని, నిత్యం బాలికలు, మహిళలు ఆ ప్రాంతంలో తిరుగుతుంటారని, అటువంటి చోట ఇలాంటి చిల్లర గ్యాంగ్ అల్లరి వేషాలు వేయడం ఏంటని పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు. చరణ్ గ్యాంగ్ బైకులతో హల్చల్ చేస్తే ఎందుకు అరికట్టలేక పోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇలాగే ఒక వ్యక్తిని చరణ్ గ్యాంగు సభ్యుడు వేగంగా వచ్చి ఢీకొన్నాడు, బైకుతో ఢీకొట్టడమే కాకుండా తిరిగి అతనిపైనే ఎదురు తిరగడంతో స్థానికులు ఇదేంటని నిలదీసి వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇటీవలనే పట్టణ సీఐ కృష్ణయ్య నిత్యం అక్కడ బీట్ వేస్తూ, చిల్లర వేషాలు వేసే గ్యాంగులను, యువకులకు అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. కానీ చరణ్ లాంటి చిల్లర యువకులు గ్యాంగుల పేరిట వేస్తున్న వెధవ వేషాలను, రౌడీ చేష్టలను పోలీస్ అధికారులు అరికట్టడంలో ఎందుకు విఫలమవుతున్నారని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారిని గుర్తించి కట్టడి చేయకపోతే మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది. వీరి వెనుక ఎవరున్నా పోలీస్ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు, మేధావులు కోరుతున్నారు.

20 ఏళ్ల తరువాత ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - నందికొట్కూరు : ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి మధుర జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు చేసే అల్లరి స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న గ్యాంగ్?లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 20ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. నంద్యాల జిల్లా నంది కొట్కూరు మండలం వడ్డేమాన్ గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. ఆత్మీయ కలయిక అప్పటి ఉపాధ్యాయులతో కలసి సమావేశం ఏర్పాటు చేసుకొని 20ఏళ్ల తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. 2002-2003 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 20ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు.వాట్సప్ వేదికగా గత మూడు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈకార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. ముందుగా వందేమాతరం గేయం ఆలపించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేశారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి,తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు ఫాతిమాభి, కొచ్చేరువు హెడ్మాస్టర్ మురళీధర్ రెడ్డి, సరస్వతి, సంపూర్ణ, కృష్ణమూర్తి, లైబ్రరీ శంకరయ్య, ఆంజనేయులు, పూర్వ విద్యార్థులు నల్లమల్ల స్వాములు, సగినేల నాగరాజు, జగన్, కిరణ్ ,మునిస్వామి, రఘురామయ్య, సాంబశివుడు ,దేవేంద్ర గౌడ్, అనిల్, వీరితోపాటు దాదాపు 100మంది పాల్గొన్నారు.

ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - అవుకు : నేడు జరగబోయే ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నియోజకవర్గ నోడల్ అధికారి ఉమాకాంత్‌రెడ్డి తెలిపారు.పట్టబద్రులు 1097మంది, ఉపాధ్యాయులు 54మంది తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. ఎన్నికల నిర్వహణకు ఒక్కొక్కరు చొప్పున మైక్రో అబ్జర్వర్,ఫోటోగ్రాఫర్,వెబ్ కాస్టింగ్ విధులు నిర్వహించనున్నారు. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్సై జగదీశ్వర రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం పోలీసు బందోబస్తును ఎస్సై పర్యవేక్షించారు.

విశాలాంధ్ర - పాములపాడు : నేడు జరిగే ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు కూడా చేసావని తాసిల్దార్ రత్న రాధిక తెలిపారు, శనివారం ఆమె ఏఎస్‌ఆర్ జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని ఉదయం 8గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఆతర్వాత వచ్చిన వారిని అనుమతించరని ఓటర్లు సకాలంలో వచ్చి తమ ఓటు వినియోగించుకోవాలని ఆమె తెలిపారుఆమె తెలిపారు, వృద్ధులకు వికలాంగులకు సీనియర్స్ సిటిజన్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

విశాలాంధ్ర - బనగానపల్లి : పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు మొత్తం ఏర్పాట్లు పూర్తి అయినట్లు బనగానపల్లె నియోజవర్గ ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ సువర్ణ దేవి తెలిపారు. బనగానపల్లి నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఓట్లు7774, ఉపాధ్యాయ ఓట్లు343 ఉన్నట్లు తెలిపారు. బనగానపల్లె మండల వ్యాప్తంగా గ్రాడ్యుయేట్స్ ఓట్లు2949, ఉపాధ్యాయ ఓట్లు343 ఓట్లు ఉన్నట్టు తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కస్బ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

ఉయ్యాలవాడకు చేరిన ఎన్నికల సామాగ్రి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : సోమవారం జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికల పోలింగ్ సామాగ్రి ఆదివారం ఉయ్యాలవాడకు చేరుకుంది. మండలంలో పట్టభద్రుల ఓటర్లు 687 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 21మంది ఉన్నారు. వీరి కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విడివిడిగా రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం పోలింగ్ కేంద్రానికి పిఓ, ఏపిఓ, ఇద్దరు ఓపిఓఎస్ లు, ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను జిల్లా ఎన్నిక అధికారులు నియమించినట్లు తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆళ్ళగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, నీటి సౌకర్యాలను పరిశీలించారు. రెండు పోలింగ్ కేంద్రాలు పట్టభద్రుల కోసం, ఒక పోలింగ్ కేంద్రం ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేశామని రూరల్ సిఐ తెలిపారు. పోలింగ్ రోజు ఈ నెల 13ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ వివరించారు. ఆయన వెంట ఎస్ఐ రమణయ్య,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడులోని

ఏఎస్‌ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల కు ఆదివారం స్థానిక ఎస్సై జి. అశోక్ నాలుగు ఫోన్లను బహుకరించారు వాటిని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవానంద్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవిలో ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఉక్కపోత గురికాకుండా దానివల్ల వారి చదువుకు ఆటంకం కలగకుండా ఉండేందుకు నా వంతు సహాయం చేశానని విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణతయి వారు ఉన్న స్థాయికి చేరాలని తెలిపారు, ఈ సందర్భంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో టీడీపీ నాయకులు మద్దుబై, అలిషేర్ కుమార్తె నిఖా మహోత్సవానికి టీడీపీ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి నివాసంలో మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా ఆధ్వర్యంలో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భాగంగా పార్టీ నాయకులు చేతులమీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నివాళులర్పించారు.ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి, సిద్ధం శివరం, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ ప్రతాపరెడ్డి వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : పట్టణంలోని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.రాష్ట్ర డైరెక్టర్లు అబ్దుల్ సుకుర్మియా, గంగిరెడ్డి రమాదేవి, కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, ధర్మారెడ్డి, వైసీపీ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య, నాయకులు తుమ్మలపల్లి విక్టర్, బిజినవేముల మహేష్,మల్యాలశంకరయ్య, దామగట్ల రత్నం,వైసీపీ కార్యకర్తలుపాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : పట్టణంలోని వైకాపా కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ రమేష్‌గౌడ్, వైసిపి నాయకులు గంగుల రామిరెడ్డి, కాంట్రాక్టర్ నజీర్, డాబా మనోహర్ రెడ్డి, నరసయ్య తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : కేంద్రాన్ని ఎదిరించి సొంత పార్టీ స్థాపించిన దమ్మున్న నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని శిల్ప భువనేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయం నందు శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి.స్టేట్ డైరెక్టర్ అంజాద్ అలీ, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఆసియా మూరఫ్, మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జి శివ శంకర్ రెడ్డి, ఎంపీపీ నల్లకాలువ తిరుపాలమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళా సోదరీమణులు, యువకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, మార్చి 2023

స్కూల్ స్వీపర్స్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : ఏపీ ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆది వారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన స్కూల్ స్వీపర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో బాత్ రూములు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అంటువ్యాధులు వ్యాపించకుండా శుభ్రంగా ఉంచు టకు ప్రభుత్వం స్కావెంజర్స్, స్వీపర్సుగా పలువురు గ్రామీణ మహిళలను నియమించిందని వీరికి వేతనంగా ఎంపీపీ పాఠశాలలో 2000 రూపాయలు, అప్పర్ ప్రైమరీలో 2500రూపాయలు, హైస్కూల్లో 4000రూపాయల వేతనం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని, అయితే 18నెలలుగా వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఏపీ ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్‌కు జీవో నెంబర్ 108 ప్రకారం 11,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయాల సంఖ్య పెంచాలని, స్కూల్ స్వీపర్స్‌కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, యూనిఫారం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కొరకు ఈనెల 17న చలో విజయవాడలో తలపెట్టిన ధర్నా కార్యక్ర మానికి స్కూల్ స్వీపర్స్ అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీ యూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, స్కావెంజర్స్ సభ్యులు సుంకమ్మ, లక్ష్మీ దేవమ్మ, ఉమా, వరలక్ష్మి, ప్రమీల, అనిత,శారదమ్మ,లక్ష్మమ్మ, రామాంజినమ్మ, పాల్గొన్నారు.

నంద్యాల కేంద్రంగా నకిలీ పత్తి విత్తనాలు

విశాలాంధ్ర - ఆస్పరి : ఉగాది పండుగ తర్వాత ఖరీఫ్ సాగు ప్రారంభం కావడంతో నంద్యాల కేంద్రంగా మార్కెట్ లోకి నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు తిమ్మన్న ఆరోపించారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏటా నకిలీ, నాణ్యతలేని విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపో తున్నారని, నకిలీ బ్రాండులు, కంపెనీలు, మొలకెత్తే శాతం తక్కువ ఉన్న విత్తనాలను విక్రయిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విత్తన మార్కెట్లో అక్ర మార్కులు అనేక విధాలుగా మోసాలకు పాల్పడుతున్నా వారిని గుర్తించడంలో వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు విఫలమతున్నారని విమర్శించారు. గత సంవత్సరం నంద్యాల జిల్లాలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధి నకిలీ పత్తి విత్తనాల వ్యవహారాన్ని సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో హైకోర్టులో కేసులు వేయడం జరిగిందని వివరించారు. నకిలీ పత్తి విత్తనాలు ఇప్పటికే గ్రామాల చేరుతున్నాయని, జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి నకిలీ పత్తి విత్తనాలను అరికట్టాలని కోరారు.

15న కౌలు రైతుల సంఘం జిల్లా సదస్సు

ఈనెల 15వ తేదీన ఆస్పరి పట్టణంలో ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు తిమ్మన్న తెలిపారు. ఈ జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి జమలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాటమయ్య, జగన్నాథంలు పాల్గొంటారని తెలిపారు. కావున జిల్లాలోనే కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం అధ్యక్షులు ఉరుకుందప్ప, సీపీఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, శివన్న, ఉరుకుంద, గిడ్డయ్య, రంగన్న, గోపాలు, ఎర్రిస్వామి, రంగస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - మంత్రాలయం : 13వ తేదీన జరిగే శాసనమండలి ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీ చేస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిపోతుల నాగరాజుకు టీచర్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని రెండవ ప్రాధాన్యత ఓటు టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఓటు వేసి గెలిపించాలని. సీపీఐ మంత్రాలయం నియోజవర్గం కార్యదర్శి డి భాస్కర్‌యాదవ్. సిపిఎం మండల కార్యదర్శి హెచ్ జయరాజు అన్నారు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 13,3.2023. తేదీ జరిగే శాసనమండల ఎన్నికలు చాలా ప్రాముఖ్యమైనవి శాసన మండల కి ఒక మంచి వ్యక్తిని గెలిపించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పట్టుబద్ధులందరూ ఆలోచించి ఓటు వేయాలని ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండగా పోరాట పటిమ కలిగిన వ్యక్తులను పోతుల నాగరాజును కత్తి నరసింహారెడ్డినిగెలిపించాలనివారు కోరారు అదేవిధంగా 30% నకిలీ ఓటును ఉన్న వాటిని వెంటనే తొలగించి ఈసీ దినపైన స్పందించి చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం నాయకులు బి.అనిల్,డి.ఆంధ్రయ సీపీఐ నాయకులు. లక్ష్మణ్‌నాయక్, థామస్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవాలి

▶ ఉదయం 8గంటల నుంచి 4గంటల వరకు పోలింగ్

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో కర్నూలు డివిజన్‌కు సంబంధించిన ఎన్నికల పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి, నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, సోమవారం ఉదయం 8గంటల నుంచి 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తాము వేసిన ఓటు చెల్లుబాటు అయ్యేలా ఓటర్లు ఓటు వేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నిక జరగనున్నదని కలెక్టర్ తెలిపారు. ఓటింగ్ విధానం సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా ఉంటుందని, బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేరుకు ఎదురుగా ఉన్న బాక్సులో, ప్రాధాన్యత నంబర్లను వేయాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాలెట్ పేపర్ పై ఎటువంటి గుర్తులూ ఉండవని, అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. అభ్యర్థుల పేరుకు ఎదురుగా అంకెలతోనే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభ్యర్థులందరికీ ఓటు వేయవచ్చునని సూచించారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధులకు సిబ్బంది గైర్హాజర్ అయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ పేపర్ మడత వేయడం, బ్యాలెట్ బాక్సులు సీలింగ్ తదితర అంశాల్లో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. కర్నూలు ఆర్డీఓ హరి ప్రసాద్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, సిపిఒ అప్పలకొండ తదితర జిల్లా అధికారులు, కర్నూలు డివిజన్ జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్‌లు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు గిరిపై ఉన్న స్వామివారిని దర్శించడానికి మెట్లకు కుంకుమ బండారాన్ని పూస్తూ సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపై వెళ్లారు. దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమాలు జరిగాయి పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే అంగర్వలి షేక్ బురనుద్దీన్ అల్లావలి దర్గాలలో భక్తులు ప్రత్యేక ఫాతిహాలు చదివించారు భక్తులతో దర్గాలు కిటకిటలాడాయి.

కొత్తపేటలో ఘనంగా ఉరుసు

విశాలాంధ్ర - దేవనకొండ : మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన మస్తాన్ వలి స్వామి నెల ఉరుసు ఆదివారం వైభవంగా జరిగింది. మహారాష్ట్ర, కర్ణాటక, జిల్లా నుండి భక్తదులు అధికంగా తరలివచ్చారు. స్వామి వారి అశ్వం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దర్గా ఆవరణంలో కవాతు నిర్వహించారు. భక్తాదులకు అన్నదానం చేశారు.

మంచినీటి బోరుకు మరమ్మత్తులు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద గ్రామపంచాయతీ ప్రజల కు త్రాగునీటిని ఎల్ఎల్‌సి కాల్వ ద్వారా సరఫరా చేస్తున్నారు. ఎల్ఎల్‌సి దిగువ కాలువలో నీటి సరఫరా ఉన్నంతవరకు గ్రామంలో నీటి సరఫరా జరుగుతుంది. కాలువలో నీటి సర ఫరాను అధికారులు పూర్తిగా నిలిప ివేస్తే ప్రజలకు నీటి కష్టాలు ఏర్పడకుండా ముందస్తుగా గ్రామ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ సర్పంచ్ తనయుడు పంప ఆదివారం మంచినీటి బోర్లను మరమ్మతు చేశారు మంచినీటి బోర్లు మరమ్మతు పైపు లీకేజీలను బోర్ మెకానిక్ ఫయాజ్ ద్వారా చేయించారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు వేసవిలో ఎలాంటి మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్ని మంచినీటి బోర్లను మరమ్మతు చేసి ప్రజలకు మంచినీటి సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. వాటర్ మెన్లు చాకలి ఎల్లప్ప గోపాల్ రమేష్ కృష్ణ హాజరయ్యారు.

రథోత్సవానికి ముస్తాబైన దేవి ఆలయాలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో ఉగాది పర్వదినం సందర్భంగా బొమ్మ గుండనహళ్లి లో రామ లింగమ్మ దేవి హెబ్బటంలో శక్తిసవరమ్మా దేవి వందవాగరిలో దుర్గాదేవి పెద్ద గోనె హాల్లో సుంకులమ్మ దేవి రథోత్సవాలు ఈనెల 22న జరగనున్నాయి. రథోత్సవం సందర్భంగా దేవి ఆలయాలను నిర్వాహకు అన్ని హంగులతో ముస్తాబు చేస్తున్నారు దేవి ఆలయాలకు కొత్త రంగులను నిర్వాహకులు వేస్తున్నారు. అలాగే రథచక్రాలను కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. తేరు వీధిని ట్రాక్టర్లతో చదును చేశారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ త్రాగునీరు రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించడానికి అధికారులు ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్యం లోపించకుండా అధికారులు చర్యలు చేపట్టారు రథోత్సవంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు. రథోత్సవం సందర్భంగా దేవి ఆలయాలతో పాటు భక్తులు కూడా తమ ఇండ్లకు కొత్త రంగును వేయిస్తున్నారు. రథోత్సవంలో బయలాట కన్నడ ప్రదర్శనలు భజనలు కీర్తనలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆయా ఆలయ నిర్వాహకులు తెలిపారు. రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు గ్రామ సర్పంచ్లు విజ్ఞప్తి చేశారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - పత్తికొండ : మండలంలోని హెరూసూరు గ్రామంలో అనాధ శవానికి ఆదివారం యువ స్పందన సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. హెరూసూరు గ్రామంలో గత కొంతకాలంగా అనాధగా ఉన్న ఓ వ్యక్తి నిద్రావస్థలో మృతిచెందగా గ్రామ సర్పంచ్ నాగప్ప, యువ స్పందన సభ్యులు రమేష్ స్పందించి మృతదేహానికి పూలమాలవేసి, సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద మండలంలో సోమవారం జరిగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్‌లో రెండు పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుల పోలింగ్ బూతులు కేవలం ఆరుగురు ఉపాధ్యాయులు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించాల్సి ఉంది మండలంలో 527పట్టభద్రుల ఓటర్లు ఉండగా 455మంది పురుష ఓటర్లు 72మంది మహిళా ఓటర్లు ఉన్నారు పట్టభద్రులు ఎమ్మెల్సీ స్థానాలకు 49మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇప్పటికే ఆయా పార్టీల రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండడానికి ఎస్ఐ అబ్దుల్‌జహీర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ బూత్ అధికారి సిబ్బందిని అలాగే జోనల్ రూట్ ఆఫీసర్లను అధికారులు నియమించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఆయా పార్టీల వారు ఆర్థిక నగదు అందించడా నికి తల ములకనయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు అదేరోజు జరగనున్న సందర్భంగా మండలంలోని 14ఎంపీటీసీలు జడ్పీటిసిలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు వీరి కోసం ఆదోని ఆర్డిఓ ఆఫీసులో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ ఓట్ల కోసం భారీగా నగదును ముట్ట చెప్పినట్లు ప్రజలు ఆరోపించారు. ఎంపీటీసీల ఓట్ల కోసం ఇరు పార్టీల నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఓటు వేయడానికి ఎంపీటీసీ జడ్పీటిసిలు ఆదోనికి తరలి వెళ్ళనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అధికారులు అన్ని హంగులతో కసరత్తు చేశారు. ఓట్ల వేటలో మాత్రం ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఉపాధ్యాయ పట్టభద్రుల పోలింగ్ బూత్‌లో ఆయా అభ్యర్థుల తరపు నుండి ఏజెంట్లు కూర్చుంటారు. పోలింగ్ బూతులు మంచినీరు విద్యుత్ ఫ్యాన్లు మరుగు దొడ్లు మూతశాలలు బారికెట్లు రాంప్‌లు మెట్ల ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికల జోనల్ ఆఫీసర్ కోనేటి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగనున్నాయి ఓటర్లు ఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చి విజయ మాల వేస్తారో వేచి చూడాలి మరి...!

లోకజ్ఞానాన్ని మార్క్సిజం స్థాయికి పెంచాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : పుస్తకాన్ని చదివే ప్రతిపాఠకుడూ రచయితేనని చదివిన సారంలోని తత్వాన్ని లోకజ్ఞానంగా సంపాదించుకున్న లోకజ్ఞానాన్ని మార్క్సిజం స్థాయికి పెంచాలని ప్రముఖకవి హెచ్చార్కె అన్నారు. నగరంలోని లలిత కళాసమితిలో ఆదివారం ఉదయం అనంతపురంకు చెందిన రచయిత డా.శాంతినారాయణ రచించిన సాధన నవల ఆవిష్కరణ సభ జరిగింది. ఈ నవలను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ రాయలసీమలో సాహిత్యం కొత్త పుంతలు తొక్కుతోందని ఈ వొరవడి కొనసాగాలని కవిత్వం,కథలలో తనదైన పాత్ర పోషిస్తుందని ఇది సాహిత్యానికి ముఖ్యంగా భారతీయ సాహిత్యానికి శుభపరిణామమన్నారు. సాధన నవల రాయలసీమ నీటి సమస్యను ప్రస్ఫుటంగా చూపటమే కాక అనేకానేక ప్రశ్నల్ని లేవనెత్తిందని, అనేక చారిత్రక విషయాలను చెబుతూనే మన కళ్ళముందు వర్తమానస్థితిని తేటతెల్లం చేసిందన్నారు. కవికి సామాజిక కోణం అనివార్యమని ఈతరుణంలో సాగేప్రయాణం ప్రజాచైతన్యం వైపు సాగాలని సామాన్యులకవసరమైన అక్షరాలను సృష్టించగలిగినపుడే సాహిత్య సామాజిక ప్రయోజనం నెరవేరుతుందన్నారు. నవలను పరిచయం చేసిన నాగేశ్వరాచారి మాట్లాడుతూ సాధన రాయలసీమ అస్తిత్వాన్ని నీళ్ళను కన్నీళ్ళతో తడుపుతుందన్నారు. రాజకీయ రాబంధులు చేసే మోసాలను రచయిత సృజనాత్మకంగా చెప్పారన్నారు. ప్రముఖరచయిత బండినారాయణ స్వామి మాట్లాడుతూ గాయపడిననేల అన్న ఉపశీర్షికతో సాగిన ఈ సాధన నవల రాయలసీమ సాహిత్యాన్ని ప్రభావితం చేస్తుందని వర్తమాన పరిస్థితుల్లో అవసరమైనదన్నారు. రాయలసీమలో ఏయే ప్రాంతం ఏవిధంగా పాలకుల నిర్లక్ష్యానికిబల్కెందో ఏ జిల్లాని ఏవిధంగా మోసం చేశారో సమగ్రమైన ఆధారాలతో ఈ నవల అత్యంత సృజనాత్మకంగా రూపుదిద్దుకున్నదన్నారు. డా.శాంతినారాయణ మాట్లాడుతూ ఈ నవలకు ప్రధాన కారణం సీమ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలేనని ఈ నవలను సీమలోని సాహిత్య కారులందరూ ఆదరిస్తున్నారన్నారు. సభాధ్యక్షులుగా జి.వెంకట కృష్ణ వ్యవహరించిన పుస్తక పరిచయ సభలో కవులు జంధ్యాల రఘుబాబు, మారుతీ పౌరోహితం, ఇనాయతుల్లా, ఆవుల చక్రపాణియాదవ్,నెమిలి చంద్ర శేఖర్‌రెడ్డి, డి.అయ్యన్న, సయ్యద్ జహీర్ అహ్మద్, ఏవిరెడ్డి, పఠాన్ సుల్తాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి తరలి వెళ్ళిన మహిళా భక్తులు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద కోట వీధి నుండి వందలాది మంది భక్తులు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం ఆదివారం పాదయాత్రకు తరలి వెళ్లారు. స్థానిక భోగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఓం నమశ్శివాయ మంత్రాన్ని పలుకుతూ పాదయాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది మాదిరిగా శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టి నట్లు భక్తులు, కాశప్ప, మరి, బసప్ప, అజ్జప్ప, కుమారి, పుట్టప్ప,రమేష్ తెలిపారు. మూడు రోజుల పాటు పాదయాత్ర కొన సాగుతుందని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకుని తిరిగి స్వగ్రామానికి చేరుకుంటామని మహిళా భక్తులు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం కోసం పాదయాత్రలో పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహిస్తాం

విశాలాంధ్ర - ఆదోని : నేడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు ఎన్నికలకు విధులు నిర్వహించే ఏపీవోలకు, పిఓలకు శిక్షణ నిర్వహించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలని సూచించి, సబ్ కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్, రూట్ బస్సులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదోని డివిజన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో 28 పీవోలు, 28 ఏపీవోలు, 58 ఓపిఓలు, 28 మైక్రో అబ్జర్వర్లు, 6 జోనల్ ఆఫర్స్, 6 రూట్ ఆఫీసర్స్ 29 వెబ్ కాస్టింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రమణ కాంత్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విలేఖరిగా జయరాజుకు అవార్డు

విశాలాంధ్ర - మంత్రాలయం : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి సుబుధేంద్ర తీర్థుల ప్రశస్తి-2023 అవార్డులకు ఎంపిక చేశారు. ఆదివారం రాత్రి మఠం యాగశాలలో ప్రత్యేక వేదిక పై ఉత్తమ విలేఖరిగా ఎన్నికైన ఏపియుడబ్ల్యూజే తాలుకా ప్రధాన కార్యదర్శి, మంత్రాలయం ఆంధ్రజ్యోతి విలేఖరి వగరూరు జయరాజుకు మఠం పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థులు చేతులు మీదుగా అవార్డును అందజేశారు. దీంతో పాటు రాఘవేంద్ర స్వామి మెమెంటో, నగదు, పట్టుశాలువ, వెండి గిన్నె, ప్రశంసపత్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి సత్కరించారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత జయరాజు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం పూర్వ జన్మసుకృతమని అన్నారు. పత్రికా రంగంలో సేవలు అందించిన జర్నలిస్టులకు గుర్తింపు ఇచ్చిన మఠం పీఠాధిపతులు సుభుధేంద్ర తీర్థులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, డాక్టర్, పండిత కేసరి రాజా యస్.గిరిరాజ ఆచార్, మఠం యాజమాన్యం ఏఏఓ మాధవశెట్టి, మఠం మేనేజర్లు యస్‌కె. శ్రీనివాస్‌రావు, వెంకటేష్ జ్యోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రాలయం ఏపియుడబ్ల్యూజే మండల, తాలూకా కమిటీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గయ రామాచార్, మఠం ఈఈ సురేష్ కోణాపూర్, ఏఈ బద్రినాథ్, సూపర్నింట్లు రవికులకర్ణి, విజయేంద్ర ఆచార్, అనంత పురాణిక్, డియం ఆనందరావు, వాదిరాజ ఆచార్, ద్వారపాలక అనంతస్వామి, వ్యాసరాజ ఆచార్, ప్రకాష్ ఆచార్, బిందు మాధవ్, వాజేంద్ర ఆచార్, మంత్రాలయం సిఐ శ్రీనివాసులు, యస్ఐలు వేణుగోపాల్ రాజు, వెంకటేశులు, ఏయస్ఐ ఆనందరెడ్డిలు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే హర్షం : మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం వారు ఉత్తమ జర్నలిస్టుగా జయరాజును ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం పట్ల ఐజేయు జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కె.నాగరాజు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ ఎన్ రాజు, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్‌లు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పత్రికా రంగం నుండి ఉత్తమ సేవలు అందించిన జర్నలిస్టులను గుర్తించి మఠం పీఠాధిపతులు అవార్డు అందించడం అభినందనీయమని ప్రకటనలో తెలిపారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- పత్తికొండ : పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కీర్తిశేషులు దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, చిన్నహుల్తి, చక్రాల, సర్పంచులు కేశవరెడ్డి, శ్రీరాములు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, జిల్లా ప్రధాన కార్యదర్శి లలితా రామచంద్ర, మండల కన్వీనర్ కారం నాగరాజు, నాయకులు బాబు రెడ్డి, పల్లె ప్రతాప్ రెడ్డి, బలరాం, సోమశేఖర్, గుండు జిలాన్, హుస్సేన్ పీరా, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు పట్టణం, గ్రామాల్లో ఆదివారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎర్రకోట గ్రామంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి జెండాను ఎగురావేశారు. మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్,జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యాక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి బసరకోడు వీరేంద్ర, అధికార ప్రతినిధి కె. సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె. రాజశేఖర్, పట్టణ కన్వీనర్ బంగి శ్రీరామ్, కౌన్సిలర్లు, ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : హొళగుందలో ఆదివారం మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో వైకాపా పార్టీ 13 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. వైకాపా నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ సిఎంగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి అనతి కాలంలో వైకాపా పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చారని కొనియాడారు. ఎంపీపీ నూర్జహాన్ తనయుడుఈసా,వైకాపానాయకులు శేషప్ప మేలు గిరి లక్ష్మన్న, జయన్న, ఎస్కేగిరి,పల్లెఈరన్న,కంచప్పమల్లయ్య,ఎంపిటిసి మల్లికార్జున పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఆదివారం వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి హాజరయ్యారు. రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, జెడ్పిటిసి సభ్యులు రాజేశ్వరి జాము రాజేశ్వరి, సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్రరెడ్డి, నాయకులు రవిచంద్రారెడ్డి, జాము మూకన్న,శివరామిరెడ్డి,ముక్కరన్న,తిక్కన్న, అర్లప్ప, శాంతి, సుధాకర్, లోకయ్య, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.